# సుధ

రచన:
ఆదిభట్ల లక్ష్మి

(గత సంచిక తరువాయి)

'ఆ రోజు సుధ ఆనందానికి అవధులు లేవు, ఆ రోజే తనకి జీతాలిచ్చేరోజు రెండువందల యాభై అందుకొంటుంది. అందులో ప్రతిపైసా తనకు ఎంత విలువైనవి'

'తొందరగా తెమిలి తనకిష్టమైన ఆకాశరంగు చీర మీద హంసల బారున్న చీర, అదేరంగు బ్లౌసు వేసుకొని, తల్లో సన్నజాజులదంట తురుముకొని నిలువుటద్దంలో తన రూపు తనే చూసుకొని కొద్ది నిమిషాలు మురిసిపోయింది.

'అమ్మా నే వెళ్తున్నా' అంటూ బస్‌స్టాప్ వైపుదారి తీసింది సుధ.

తొమ్మిదిగంటలకల్లా ఆఫీసు చేరుకొని తన సీట్లో కూర్చొని ఆనందంతో చక చకా పన్చేసుకుపోతోంది' ఏమిటో ఆనందం వచ్చినా పట్టలేదు. దుఃఖం వచ్చినా పట్టలేదు, పిచ్చి మనస్సు అనుకొంది సుధ.

జీతాలకి కవరందుకొంటూంటే అనిర్వచనీయమైన ఆనందం పొందింది సుధ. జీతాలివ్వటం పూర్తయ్యేసరికి ఏడుగంటలైపోయింది అప్పటికే అంతా వెళ్ళిపోయారు. ఎలా బాబూ ఈ చీకట్లో ఇల్లు చేరుకోటం అనుకొంటూ భయంగా, తొందరగా బస్‌స్టాప్ చేరుకుంది.

వస్తూ వుండిపోయిన రఘునాథ్‌గారు సుధ వెళ్ళటం గమనించలేదు ఆయన పైకి వచ్చి కార్లో కూచుంటూ, 'డ్రైవర్ రామ్‌తో, రామ్ అబ్బాయి డిస్పెన్సరీ దగ్గర ఒకసారి కారాపు' అబ్బాయి ఈవేళ వచ్చేస్తానన్నాడు అన్నారు.

'అలాగే సార్' అంటూ స్టార్ట్ చేసాడు రామ్!

రామ్ డిస్పెన్సరీ దగ్గర కారాపాడు, అప్పటే శ్రీధర్ డిస్పెన్సరీ లాక్ చేస్తున్నాడు. వచ్చేసాను నాన్నారూ అంటూ బాక్ సీట్లో వచ్చి కూర్చున్నాడు.

కారు ముందుకు సాగిపోతోంది రామ్ ఒక్కసారి కారాపు అన్నారు డ్రైవర్ని.

కారాపగానే, బస్‌స్టాండ్‌లో చీకట్లో నుల్చున్న సుధని చూసి ఏమ్మా బస్ రాలేదూ అన్నారు.

లేదండీ అరగంటనుండి వైట్ చేస్తున్నా రాలేదు అంది చిటుకు బిటుకుగా సుధ!

'పదమ్మా, కూర్చో డ్రాప్ చేస్తాను'

పరవాలేదండీ మీకు శ్రమ అనిపైకి అందేకాని, వెళిపోతేనే బాగుండును ఈ చీకట్లో నిల్చొంటేకన్న అనుకుంది సుధ.

బాగుంది నాకు శ్రమేమిటమ్మా పద ఎక్కు అన్నారు. బాక్ సీట్లో ఉన్న శ్రీధర్ ఇదంతా గమనిస్తూ ఎవరు చెప్మా ఈ అమ్మాయి, అనుకొన్నాడు సుధ అందాన్ని పరికిస్తూ.

'శ్రీధర్ డోరు తెరు అన్నారు'.

'శ్రీధర్ తేరుకొని డోర్ తెరచి పట్టుకొని రండి అన్నాడు.'

'సుధ కారులో ఎక్కి కూర్చుందన్న మాటేకాని, తన సీట్లోనే ఉన్న శ్రీధర్ని'చూసి ఒక ప్రక్కకి మూలకి ఒదిగి ఒదిగి కూర్చొని పైకి చూస్తూ ఉండిపోయింది.

'నేను ఎన్నిసార్లు చెప్పినా ఆ శ్రీనివాస్‌కి బుద్ధిలేదు. ఆడపిల్లలకి ముందు ఇచ్చెయ్యవయ్యా జీతాలు, వాళ్లు చీకట్లో ఒంటరి గా వెళ్ళలేరని, ఈ మారూ ఇలానే చేసాడు, రేపు గట్టిగా చెప్పాలి' అన్నారు రఘురామ్ గారు'.

'అతని మాటలకు మనసులోనే అంజలి ఘటించింది సుధ'

'ఫ్రంట్ సీట్లో కూర్చున్న రఘురామ్‌గారు వెనక్కి తిరక్కుండానే, శ్రీధర్ అన్నట్టు నీకు పరిచయం చెయ్యటమే మరిచాను. ఈ అమ్మాయి సుధ, బి. ఎ. మా ఆఫీసులోనే వర్కు చేస్తోంది టైపిస్ట్‌గా, వాడు మా అబ్బాయమ్మా సుధా. డాక్టర్ శ్రీధర్ ఇక్కడే డిస్పెన్సరీ మెయింటన్ చేస్తున్నాడు అన్నారు.

ఇద్దరూ ప్రతి నమస్కారాలు చేసుకొన్నారు. ఒక్కసారి ఇద్దరి కళ్ళూ కలసుకొన్నాయి.

'గ్లాడ్ టూ మీట్ యూ' అన్నాడు శ్రీధర్.

'సిగ్గుగా తలవాల్చేసుకొంది సుధ'

'ఇక్కడే కొద్దిగా ఆపండి మా ఇల్లు అదిగో అంది సుధ' రఘురామ్‌గారి నుద్దేశించి.

రామ్ కారాపాడు.

'వెంటనే డోర్ తెరవలేకపోవటంతో, నే తెరుస్తానుండండి అంటూ ముందుకు వంగి తీయటంలో అతను తనకి మరీ దగ్గర కావటంలో సుధ వొళ్ళు ఒక్కసారి జల్లుమంది.

'వస్తానండీ అంటూ గబగబా దిగిపోయి, థాంక్స్ చెప్పింది. వెళ్ళమ్మా జాగ్రత్త అంటూ హెచ్చరించారు,

'చీకటో గబగబావస్తున్న సుధని చూసి ఏమ్మా ఇంత ఆలస్యం, అన్నాడు ఏకకంఠంనుండి సుబ్బారావుగారు, సావిత్రమ్మ!'

(తరువాయి 19వ పేజీలో)

(10 వ పేజీ తరువాయి

'ఈరోజు జీతాలు కదమ్మా' అందుకే ఇంత ఆలస్యమై పోయింది.

'పాపం మా ఆఫీసర్ నన్ను కారులో డ్రాప్ చేసారు అంది సుధ'

తొందరగా భోజనం ముగించేసి మంచంమీద వాలి పోయిన సుధకి శ్రీధర్ రూపమే కళ్ళల్లో కదలసాగింది.

♦ ♦ ♦ ♦

'హాల్లో కూర్చొని మధు పేపర్ చూస్తున్నాడు.'

'హాల్లో మధూ వాటీస్ ది మేటర్ విత్ యూ' చాలా రోజులై మీ దర్శన భాగ్యంలేదు' అన్నాడు! శ్రీధర్.

'ఏమా ...గారూ రండి సార్, రండి సాయంత్రం ... అనుకుంటున్నా.

... మరీ నల్లపూసై పోయారు, బాగా చదివే ...స్తున్నా...టి అన్నాడు చిరునవ్వు నవ్వుతూ!

'అబ్బే అదేం కాదండి.'

'...కేం కాదండీ, మీరు డిస్పెన్సరీకి రావటంమానే సారు, నాకేం తోచటం లేదు. అందుకే ఉండబట్టలేక ఈ రోజిలా దిగబడ్డాను అన్నాడు శ్రీధర్'

'ఈ మధ్య ఒంట్లో అంతగా బాగులేదు, అందుకని కాలేజినించి తిన్నగా ఇంటికే వస్తున్నా' అన్నాడు మధు.

ఏమయిందేమిటి అంటూ చెయ్యిపట్టుకున్నాడు శ్రీధర్.

అబ్బే జబ్బేంలేదండీ జనరల్ వీక్‌నెస్' అన్నాడు మధు.

'అరెరే అక్కడికొస్తె ఇంజక్షన్ ఏదైనా ఇదును కదా, అంటూ ఆ తరువాత ఏవేవో టాపిక్స్ డిస్కస్ చేస్తూ కూర్చున్నారు. అదేమిటో వాళ్ళకది అలవాటయి పోయింది, అలా డిస్కస్ చేసుకోకపోతే వాళ్ళకి తోచదు.

'సుధలోపల్నించి కవరొకటి పట్టుకొని హడావిడిగా వస్తూ...'

'మధూ గుడ్ న్యూస్' అంటూ, ఎదురుగా ఉన్న శ్రీధర్‌ని చూడగానే ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవయ్యాయి. గుండెలు జల్లుమన్నాయి, ఈయనెందుకొచ్చారు చెప్పా ఇక్కడికి అనుకొని వెంటనే తేరుకొని, సిగ్గుముంచుకు రాగా అక్కడినుంచి లోపలికి వెళ్ళబోతూంటే'.

'అరే నీకు చెప్పటం మరిచా, సుధా ఇలారా అంటూ పిలిచాడు'

'బుర్ర వంచుకొని మెల్లగా మధు ప్రక్కన వచ్చినిల బడింది.

'ఈవిడ మా సిస్టర్ సుధ బి. ఎ. అంటూ పరిచయం చేసాడు.'

'ఇంతకు మునుపే తండ్రి పరిచయం చేసినప్పటికీ, తనకి తెలుసునంటే ఏమనుకుంటాడోనని.

'నమస్తే గ్లాడ్ టూ మీట్ యూ.' అన్నాడు శ్రీధర్.

'నమస్తె అంటూ కార్లో ఆ రోజు పరిచయాలు గుర్తుకు వచ్చి నవ్వుకొంది'

'సుధా ఈయన మా గురువుగారు, డాక్టర్ శ్రీధర్.' అన్నాడు మధు.

'బాగుంది మీరు పరిచయం చెయ్యటం, నమ్మకండి, నేనేం గురువును కాదు, ఏమీ కాదు. కేవలం ఫ్రెండ్ అన్నాడు శ్రీధర్ కొన్ని చిరునవ్వు సుధ వైపుచూస్తూ.

'ప్రతి నమస్కారంచేసి, వస్తానండీ అంటూ లోపలకు వెళ్లిపోయింది సుధ, ఇక అక్కడ నిలబడటానికి మొహ మాటపడి.'

'అరే ఆ గుడ్ న్యూస్ నీమిటో మా బ్రదర్‌కు చెప్ప కుండానే వెళిపోతున్నావే, నేనున్నాననా అన్నాడు చిలిపిగా చూస్తూ'

'అబ్బే ఏంలేవండీ అంది కాలు నేలకు రాస్తూ'.

'ఏమిటి సుధా చెప్పావరవాలేదు. అన్నాడు మధు'

అక్కయ్య వస్తుందిట అని చెప్తూ మరి అక్కడ నిల బడకుండా లోనికి వెళిపోయింది.

పాపం ఆవిడ ఎంతో హుషారుగావచ్చి నన్ను చూసి చప్పబడిపోయి నట్టున్నారు. అన్న శ్రీధర్ మాటలకు_

'నోనో దానికి క్రొత్తవాళ్ళంటే మొహ మాటం'_

'రెండు కాఫీ కప్పులు పట్టుకొని అక్కడికి ...చ్చింది సుధ'

శ్రీధర్‌కి సుధని చూచేసరికి ఎక్కడలేని ...రూ వచ్చేసింది. సుధని చూస్తూన్న కొద్దీ చూడాలనే. రూపం, సన్నగా, తెల్లగా ఉంటుంది. సోగైన ఆ కళ్లు సిగ్గుతో క్రిందకు వాలినప్పుడు మరీ బాగుంటాయి, నవ్వుతూ వుంటే సొట్టలుపడే బుగ్గలు, వెనక్కి తిరిగి నడుస్తూ వుంటే ఆ పొడుగాటి జరు ఇటు, అటూ కదలుతూ, ఎంచటానికెక్కడా వొంకలు లేవు, అటువంటి సుధను, వయసులో అందమైన శ్రీధర్ లాంటి యువకుడు చూసా డంటే ఆశ్చర్యమేముంది.

'సుధ ఆ రోజు చీకటో చూసినప్పుడే అతని రూపుకి ముగ్ధురాలైంది.'

'అలా తన వైపే చూస్తున్న శ్రీధర్ చూపులనుండి తన చూపులను విడదీసుకుంటూ ఇందండి అంది కాఫీ ఇస్తూ.

అదేమిటండీ, ఈ టైమప్పుడు కాఫీ యేమిటి అంటూనే, ఆ క్షణంలో సుధ చేతి కాఫీ అమృతంతో సమాన మనిపించి వెంటనే తీసేసుకున్నాడు.

*　*　*　*

ఆ రోజు ఆదివారం, అక్కయ్య వస్తుంది, తనకి శలవు, సుధ ఆనందానికి అవధులులేవు, ప్రొద్దుటే ఇల్లంతా సర్దేసింది, అమ్మా నే సాయంచేస్తా అంటూ వంట ఇంట్లోకి దూరింది'.

'సాయాని కేముందే తల్లీ, నువ్వెళ్ళి ఇంకేమయినా పనుంటే చూసుకో అన్నారు సావిత్రమ్మ'

ఎప్పుడూ అంతేనమ్మా నువ్వు అంటూ హాల్లో కూర్చొని తల ఆరబెట్టుకుంటూ నవల చదువుతున్న సుధకి, నవలలో ఏదీ బుర్రకి ఎక్కటం లేదు. ధ్యాస అంతా అక్కయ్యమీదే వుంది.

'అక్కయ్యని చూడాలని వుంది, అక్క ఎలావుందో, భారంగా అడుగులు వేస్తూ, నిండు చూలాలు ఎంతో అందంగా సుధ కళ్ళకి కట్టింది సునంద.

'ఏమిటీ దగ్గర ఉన్నంతకాలం ఒకరిపై ఒకరుమాటలు విసురుకోవటం, కీచులాడుకోటం, దూరంగా వెళితే చూడాలనే ఆరాటం, ఏమిటో ఈ అనుభంధం అనుకోని తనలో తనే నవ్వుకొంది. సుధ.

'సుబ్బారావుగారు హాల్లోకి వచ్చి చెప్పులేసుకొంటూ, పైమీద ఖండువ సర్దుకుంటూ, ఏమే నేను స్టేషన్‌కి వెళుతున్నా' అన్నారు.

'ఆ వస్తున్నా అంటూ కొంగుకి చేతులు తుడుచుకుంటూ వచ్చింది' సావిత్రమ్మ.

'అమ్మాయిని రిక్షాలో తీసుకురాకండేం, టాక్సీచేయించి తీసుకురాండి-అన్న ఆవిడ మాటలకు'-

'అదేమిటే నువ్వు మరీ చెప్తున్నావ్', నాకామాత్రం తెలియదూ అంటూ గుబురు మీసాలోంచి నవ్వుకుంటూ వెళిపోయారు.

కాలేజికి సెలవని మధు సునందని తీసుకురావటానికి వెళ్లాడు. సుబ్బారావుగారు తనే స్వయంగా తీసుకొద్దామనుకొన్నారు. కాని పంటలు, కోతలూ, సమయం క్షణ తీరికలేకుండా వుంది అందుకే మధుని పంపారు.

*　*　*　*

'అమ్మోయ్ అక్కయ్య వచ్చేసిందే' అంటూ కారు దగ్గిరికి పరిగెత్తింది సుధ.

'సునంద నిండుగా, హుందాగా కారు దిగింది. ఏమే సుధా బాగున్నావా అంటూ భుజంచుట్టూ చేతులేస్తూ'

ఆ నాకేం బాగానే వున్నా, పద లోపలికి అంటూ దారి తీసింది.

'ఆ లోపలికి వచ్చేయకండి అంటూ, సావిత్రమ్మగారు దిష్టితీసి మరీ లోపలకు తీసుకొచ్చారు.'

'ఏమిటమ్మా నీ చాదస్తం' అన్న సుధమాటలకి-

'పూరుకో నీకేం తెలుస్తుంది, అంటూ, రా అమ్మా సునందా, అంటూ లోనికిరాగానే ఎన్నాళ్ళయిందే తల్లీ నిన్ను చూసి' అన్నారు కంట తడిపెడతూ.

'పూరుకోమ్మా, వచ్చేసాగా' అంది తల్లి కన్నీరు తుడుస్తూ సునంద.

ఆ రోజంతా సుధ, మధు, సునంద ఒకటే కబుర్లు.

'అయితే మీ ఆఫీసెలా వుందే, హాయిగా నీపనే బావుంది. అంది సునంద-

'మా ఆఫీసుకేం బ్రహ్మాండంగా వుంది. మా ఆఫీసరెంతమంచి వారనుకున్నావ్' అన్న సుధ మాటకు'

'అహ అంతవరకూ వచ్చిందీ'

'ఛీ నీకసలుబుద్దిలేదు, ఆయన చాలా పెద్దవారు, నువ్వన్నీ ఎడరాలే'

'లేదే ఏదో హాస్యానికన్నాను.' అంది సునంద.

*　*　*　*

'ఆరోజు ఆఫీసుకు వెళ్తూ, అక్కయ్యా నీకేంకావాలో చెప్పు తీసుకొస్తాను'

'నాకు కోరికలు కోరటం తప్ప పనీలేదంటే, నీకూ వెటకారమే' అంది సునంద.

'అది కాదక్కా, నీకే మైనా కోరిక వుంటే'

'ఊ చెప్పు, కోరిక వుంటే అంది సుధ మాటలు అనుకరిస్తూ సునంద'

'మీ అబ్బాయికి, నీ కోరిక తీర్చకపోతే......కోపం వస్తుందిట' అందుకని అంది సుధ.

'ఏయ్ పిల్లా బుద్దిగా ఆఫీసుకి వెళ్ళిరా' అంటూ సాగనంపింది.

*　*　*　*

'ఆఫీసునుండి ఇంటికివచ్చిన సుధకి ఇల్లంతా ఇంత చిన్నబోయిందేం చెప్మా అనుకుంటూ, అమ్మా, అమ్మా, అంటు వంట యింటికి వెళ్ళింది సుధ.'

'సుధని చూసిన సుబ్బారావుగారు, మీ అమ్మ లేదమ్మా, అక్కకి చికాగ్గా వుంటేను, నర్సింగ్ హోమ్‌కి తీసుకొని వెళ్ళింది అమ్మా, మధూను అన్నారు.

'అతని మాటలకు గాబరాగా, నే కూడా వెళ్ళొస్తా నాన్నా మొహం కడుక్కొని అంటూ బాత్రూంలోకి దారి తీసింది.

ఇంతలో మధు, శ్రీధర్ అక్కడికివచ్చి, సుధా నాన్నగారు, అంటూ లోపలికి చూస్తూ, ఏమిటి ఎవరూ లేరా ఏమిటి అంటూ శ్రీధర్ మీరు కూర్చోండి అంటూ లోపలికి వెళ్ళారు. (సశేషం)